# మహిషాసురమర్ధని అలంకరణలో భక్తులకు దర్శనం


**పొన్నూరు, అక్టోబరు 4,ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మంగళవారం వివిధ దేవాలయాల్లో అమ్మవారు మహిషాసురమర్ధని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచే దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలోని కాశీవిశాలాక్షి అమ్మవారి దేవాలయంలోనూ, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో వాసవీమాత, తెలగపాలెం రామమందిరంలోనూ, శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయంలోని పార్వతీ అమ్మవారు, నిడుబ్రోలు చౌడేశ్వరస్వామి దేవాలయంలోని రాజరాజేశ్వరీ అమ్మవారు మహిషాసురమర్ధని అలంకరణలో భక్తులకు కనువిందు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొన్నారు. ఆయా దేవాలయాల అధికారులు అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ, కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ భక్తులకు ఏర్పాట్లు చేశారు.



**రాజ్యలక్ష్మి అమ్మవారికి చందనాలంకరణ:** విజయదశమి ఉత్సవాలలో భాగంగా మంగళవారం సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి మూలవిరాట్‌కు చందనాలంకరణ చేశారు. ఈ అలంకరణలో అమ్మవారిని భక్తులు తనివితీరా చూసి తరించారు. అమ్మవారి ఆశీస్సులు అందుకొన్నారు.

# ప్రతి రోజు స్పందన నిర్వహించాలి

**పొన్నూరు, అక్టోబరు 4,ప్రభాతవార్త:** సచివాలయ అధికారులు ప్రతి నిత్యం మధ్యాహ్నం 3గంటల నుంచి 5గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ ఆదేశించారు. మండల పరిధిలోని దండమూడి, ఆలూరు, మామిళ్ళపల్లి గ్రామాల్లోని సచివాలయాలను



)సచివాలయంలో హాజరుపట్టీని పరిశీలిస్తున్న ఎంపిడిఓ శేషమాంబ

ఆమె మంగళవారం పరిశీలించారు. అక్కడి హాజరు పట్టీని పరిశీలించారు. ఎవరెవరు విధుల్లో ఉన్నారు...?ఎవర్నా విధులకు దుమ్మా కొట్టారా..? అన్న విషయాలను పరిశీలించారు. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకొనే విధంగా ఉద్యోగులు శ్రద్ధపెట్టాలన్నారు. సచివాలయాలకు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టే విధంగా లబ్దిదారులను చైతన్యపరచాలన్నారు. లబ్దిదారులకు అవసరమైన సిమెంట్, స్టీలు, రుణాలు సకాలంలో ఇప్పించే విధంగా సచివాలయ సిబ్బంది చొరవ తీసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా యూనిఫాం ధరించాలన్నారు. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కొల్లిపర మండలంలో కన్నుల పండువగా దసరా ఉత్సవాలు

**కొల్లిపర,అక్టోబరు 4 ప్రభాతవార్త:** దసరా ఉత్సవాలు మండలంలో ఆహ్లాదకరంగా జరుగుతున్నాయి.9 వ రోజు మంగళవారం శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శివాలయాల్లో శ్రీమహిషాసురమర్ధనిగా అలంకరించటంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.మండల కేంద్రం కొల్లిపర శ్రీషిర్డీసాయిబాబా మందిరంలో,శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్త్వేశ్వరస్వామి ఆలయంలో,శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి ఆలయంలో,శ్రీఆర్యవైశ్య కళ్యాణ మండపంలో,మున్నంగా శ్రీభీమేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని శ్రీమహిషాసుర మర్ధనిగా అలంకరించారు.అదేవిధంగా వల్లభాపురం, తూములూరు, దావులూరుపాలెం,దావులూరు,హనుమాన్‌పాలెం, అన్నవరం,అత్తోట,శివవలూరు గ్రామాల్లోని శివాలయాల్లో అమ్మవారిని శ్రీమహిషాసురమర్ధనీదేవిగా అలంకరించటంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పసుపు కుంకుమలతో పూజలు చేసారు.



# గత మూడురోజులుగా హర్షవర్ధన్ కోసం గాలింపు

**కొల్లిపర,అక్టోబరు 4 ప్రభాతవార్త:** కొల్లిపర సమీపంలోని కృష్ణానదిలో తెనాలికి చెందిన కర్రె హర్షవర్ధన్(21) ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు కాలు జారి నదిలో కొట్టుకు పోయాడు.మంగళవారం కొల్లిపర తహశీల్థార్ నాంచారయ్య కృష్ణానదికి వెళ్ళి పరిశీలించారు.హర్షవర్ధన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు,ఎస్‌ఐ రవీంద్రరెడ్డిని,ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాన్ని హర్షవర్ధన్ ఆచూకి ఏమైనా తెలిసిందా అని తెలుసుకున్నారు.గత మూడు రోజుల నుంచి కృష్ణానదిలో వెతికినా ఎటువంటి ఆచూకి కనిపించలేదని ఎస్‌ఐ రవీంద్రరెడ్డి,ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం తహశీల్థార్‌కు నాంచారయ్యకు తెలియజేసారు.

# పట్టణంలో పడకేసిన పారిశుద్ధ్యం

**పొన్నూరు, అక్టోబరు 4,ప్రభాతవార్త:** పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం....పట్టణ పౌరులందరికీ మౌళిక వసతులు కల్పిస్తున్నాం....ప్రజలు కూడా సకాలంలో ఇంటి పన్నులు...మంచినీటి పన్నులు....ఇటీవల కొత్తగా వేసిన చెత్త పన్ను చెల్లించి సహకరించాలని ప్రజాప్రతినిధులు.....అధికారులు అంటున్న మాటలు. ప్రజాప్రతినిధులు...అధికారుల మాటలు మాత్రం కాగితాల కే పరిమితమ య్యాయి... క్షేత్రస్థాయి లో అమలు కావడం లేదనే విమర్శలు పట్టణంలో సర్వత్రా వినిపిస్తున్నాయి....ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు వర్షపునీటితో తడిసి ముద్దయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు లేక, మురుగు కాలువలు లేక ప్రజలు అనేక ఇబ్బందు లు పడుతు న్నారు. పట్టణం లోని 29వ వార్డు పరిస్థితీ మరీ దైయనీయంగా ఉంది. ఇంటికొకరు డెంగ్యూ, మలేరియా, టైఫాయిండ్ వంటి జ్వరాలతో బాధపడుతున్నారు. 29వ వార్డు శంకరమఠం వెనుకవైపు రోడ్లు సక్రమంగా ఉండవు, మురుగు పారుదలకు కాలువలు లేవు. ఇంటిలోని మురుగు బయటకు పోయేందుకు దారిలేక ఎవరి ఇంటి ముందు వారు ఒక గుంత తీసుకొని గుంతలోకి పంపుతున్న పరిస్థితి కనిపిస్తుంది. పాలకులు మారినా...ప్రభుత్వాలు మారినా మా తలరాతలు మాత్రం మారడం లేదని ప్రజానీకం వాపోతున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు తగ్గట్లుగా కనీస ఏర్పాట్లు చేయడాన్ని మునిసిపల్ అధికారులు మరిచారని ప్రజానీకం చెప్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన సచివాలయ ఉద్యోగులకు, వాలంటీర్లకు మా వార్డు గురించి తెలియకపోవడం హాస్యాస్పదంగా ఉందంటున్నారు. సకాలంలో ఇంటిపన్ను, నీటిపన్ను కట్టించుకొంటున్న అధికారులకు మౌళిక వసతులు కల్పించాలనే ఆలోచన రాకపోవడాన్ని తప్పుపడుతున్నారు. ఇటీవల అదేదో చెత్తపన్ను అంటూ హడావిడి చేస్తూ తప్పనిసరిగా చెత్తపన్ను చెల్లించాలని ఒత్తిడిచేసే సచివాలయ ఉద్యోగులకు వార్డులోని సమస్యలు తెలియపోవడాన్ని ప్రజానీకం తప్పుపడుతున్నారు. ఈ ఏడాది ఒక్కసారైనా దోమల నివారణకు మురుగు వున్న చోట దోమల మందు పిచికారి, ఫాగింగ్ చేసిన దాఖలాలు కానీ లేవంటున్నారు. కాలువల్లో ఎక్కడా ఆయిల్ బాల్స్ వదిలిన దాఖలాలు అసలు మేము ఎప్పుడూ చేడలేమంటున్నారు. డెంగ్యూ జ్వరంతో ప్లేట్‌లెట్స్(తెల్లరక్తకణాలు) తగ్గి వేలాది రూపాయలు వైద్యశాలలకు చెల్లించాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పెట్టిన రోజు మాత్రం ఆ వార్డులో చెత్త తొలగించడం....వార్డులోని రోడ్లన్నీ చక్కగా ఊడవడం....సున్నం గీతలు గీయడం వంటివి చేస్తునా న్నరంటున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి సుపరిపాలన అందించాలని చెప్తున్న మాటలు నీటి మూటలుగా మిగిలిపోతున్నాయని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా మునిసిపల్, సచివాలయ సిబ్బంది లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వార్డులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జ్వరాల బారి నుంచి ప్రజలను కాపాడాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

**-కాలువలు,రోడ్లు లేక అల్లాడుతున్న ప్రజలు**
**-రోడ్లపైనే ప్రవహిస్తున్న మురుగునీరు**
**-ఇంటికో జ్వరపీడితుడు**
**-పారిశుద్ధ్యంపై శ్రద్ధపెట్టని అధికారులు**
**-సచివాలయ సిబ్బంది ఎక్కడ..?**

# ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటి పేరు మార్పు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

**చిలకలూరిపేట, అక్టోబరు3,ప్రభాతవార్త:** యన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటి పేరు మార్పు దుర్మార్గమైన ఆలోచన అని యూనివర్సిటి పేరు మార్పును వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమండ్ ఛేశారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 3వ రోజు రిలే నిరహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షకు టిడిపి పట్టణ ప్రదాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, శారదా హైస్కూల్ మాజీ ఛైర్మన్ మద్దుమాల రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పిలుపుమేరకు దీక్ష చేపట్టినట్లు తెలిపారు. వైద్య విద్యకు ప్రత్యేక విశ్వ విద్యాలయం ఉండాలనే సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 1986లో ఈ హెల్త్ యూనివర్సిటి ఎర్పాటు చేశారని, యన్‌టిఆర్ మరణానంతరం ఆయన జ్ఞాపకార్ధం 1998లో టిడిపి హయంలో యన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటి గా పేరు పెట్టటం జరిగిందన్నారు.ముఖ్య మం త్రి జగన్ కొత్తగా వేరే యూనివర్సిటి కట్టి తన తండ్రి పేరు పెట్టుకోవాలని సూచించారు. జగన్ ప్రభుత్వం ఉన్న వాటికే పేర్లు మార్చడం, కూల్చడం, రంగులను వేయడం తప్ప మూడున్నర సంవత్సరాలలో చేసిందేమిలేదని వారు విమర్శించారు. పేరు మార్పు నిర్ణయాన్ని వెంటనే వేనుకకు తీసుకోవాలని హెచ్చరించారు. 3వ రోజు రిలే నిరహారదీక్షలో అమరా రమాదేవి, అద్దంకి అనిత భాయి, షేక్ గౌస్య బాచిన శరత్‌బాబు, మారెళ్ల అప్పారావు, షేక్ జానీభాష, మండవ వెంకట్రావు, కొండా శ్రీను, అమరా మణికుమార్, పిల్లికోటి, షేక్ ఖాజా మొహిదీన్, షేక్ కరీం, నరవర్య, బాలాజి సింగ్, షేక్ మస్తాన్‌వలి, గుర్రం నాగపూర్ణచంద్రరావు, తన్నీరు పుల్లారావు, బడుగు యాకోబు, బడుగు జాకబ్‌రాజు, బెజ్జం రవి, షేక్ ఇస్మాయిల్, కాటా చంటి, బోల్లాపల్లి రోశయ్య, వడ్డాని సుబ్బారావు, శిఖా నాగరాజు, కేసానుపల్లి రమేష్, కారుమంచి వివేకానంద, దాసరి సురేష్,నూర్ భాషా, సాయి, షేక్ మస్తాన్‌వలి, సయ్యద్ అబ్దుల్ మునాఫ్, షేక్ గౌస్, షేక కరిముల్లా, ముజఫర్ శిలార్, యంబరాల రామకృష్ణ, కటారి వెంకటేష్, గోరంట్ల వెంకటేశ్వర్లు, షేక్ సాధిక్, జంపని విహారి, షేక్ కాలేషా, షేక్ బాజి, షేక్ భారి సైదా పాల్గొన్నారు.

వీరికి మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నెల్లూరి సదాశివరావు, యస్‌యస్ సుభాని దీక్షలో కూర్చున్నవ వారికి కండువాలు వేసి సంఘీభావం తెలిపారు. అనంతరం నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ , చిలకలూరిపేట రూరల్ మండలం జవ్వాజి మదన్‌మోహన్, 4వ వార్డు కౌన్సిలర్ తెలుగుదేశం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా కార్యదర్శి జరీనా సుల్తానా, రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి జగదీష్‌బాబు, జిల్లా డిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి అందెల శౌరి, జరపల లక్ష్మీభాయి, జరుగుమల్లిచిన్నయ్య, కొండా వీరయ్య, పోపూరి లక్ష్మీ, రాయి పద్మ,టిడిపి కౌన్సిలర్లు కోత్తకుమారి, లక్ష్మీతిరుమల, కూనల ప్రమీల, కంచర్ల కరుణ, రాయని హరిత, పాములపాటి శివకుమారి, జంగా సుజాత, వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యర్తలు పార్టీ సీనియర్ నాయకులు షేక్ కమాల్‌భాష, షేక్ అల్లాభక్షు, షేక్ బాజి, అనంత వీరకుమారి, బిట్రా శ్రీదేవి, తదితరులు సంఘీభావం తెలియచేశారు. తదితరులు దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం మాజీ మున్సిపల్ ఛైర్మన్ గంజి చెంచుకుమారి, తెళ్ల సుబ్బారావు, షేక్ కరిముల్లా సాయంత్రం 5గంటలకు దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. అనంతరం పార్టీ శ్రేణులు అందరూ ర్యాలీగా వెళ్లి యన్‌ఆర్‌టి సెంటర్‌నందు యన్‌టిఆర్ విగ్రహనికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు.



తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 3వ రోజు రిలే నిరహారదీక్ష చేస్తున్న నాయకులు

# కౌన్సిల్ సమావేశంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదాలు

**చిలకలూరిపేట, అక్టోబరు4,ప్రభాతవార్త:** మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం మంగళవారం పురపాలక సంఘ మైలవరపు గుండయ్య కౌన్సిల్ హల్‌లో జరిగింది. పట్టణంలో ప్రబలుతున్న విషజ్వరాలు, వాటి నివారణకు తీసుకోనవలిసిన అంశాలపై ప్రత్యేక సమావేశాన్ని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని ఎర్పాటు చేశారు. ఈ సమావేశానికి మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. విషజ్వరాలు ప్రబలకుండా సంబందిత శాఖల అధికారులు పట్టణంలో ఏమేమి



సభలో వాదులాడుకుంటున్న మున్సిపల్ అధికార, ప్రతిపక్ష సభ్యులు

చర్యలు తీసుకున్నారో సభకు నివేదించవలసినదిగా ఛైర్మన్ శానిటరీ, ఇంజనీరింగ్, మలేరియా డిపార్ట్ మెంట్ అధికారులను కోరారు. ఈ సందర్బంగా శానిటరి ఇన్‌స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్, శ్రీనివాసరావులు మాట్లాడుతూ ప్రతి 3 వార్డులను 1 టీంగా ఎర్పాటుచేసి అవగాహన కల్పిస్తున్నామని, వార్డులలో కాలువలలో యాంటి లార్వా స్ప్రే చేస్తున్నామని, చేస్తున్న సమయంలో కాలువలలోకి నీరు వదలవద్దని ఆయా గృహ యజామానులకు తెలిపి అవగాహన కల్పిస్తునా న్మని తెలిపారు. జిల్లా మలేరియా అధికారి రత్నాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆషా వర్కర్లద్వారా అవగాహన కల్పిస్తునా న్మని తెలిపారు. కాలువలలో సిల్టు గురించి డిఈ తోట వెంకటరమణ మాట్లాడుతూ షుమారు 18 కిలోమీటర్ల మేర కాలువలలో షిల్టు తీయుట జరిగిందని తెలిపారు. పలు ప్రశ్నలకు డిఈ తోట వెంకటరమణ సభ్యులకు సమాధానం తెలిపారు. 10వ వార్డులో యన్‌టిఆర్ సుజల పథకం బిల్లులు డ్రా అయినట్లు ఆర్టిఐ యాక్ట్ కు సంబందించి తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారిపై మెమో జారీ చేయాలని ఛైర్మన్ డిఈని ఆదేశించారు. సమావేశం చివరన రసాభాసాగా మారింది. డేంగ్యూ మరణాలపై టిడిపి ఫ్లోర్‌లీడర్ గంగా శ్రీనివాసరావు చేసిన ఆరోపణలు నిరాధారమని, తమ ఆసుపత్రిలో డేంగ్యూతో ఎవరూ చనిపోలేదని హస్పటల్ డాక్టర్ ఇచ్చిన పేపర్లను ఛైర్మన్ సభకు చూపించారు. చేసిన ఆరోపణను వెనుకకు తీసుకుంటున్నట్లు టిడిపి ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు సభలో ప్రకటించారు. వెంటనే మంత్రి విడదల రజనికి సభాముఖంగా క్షమాపణ చేప్పాలని వైసిపి కౌన్సిలర్లు పట్టుబట్టారు. చివరగా ప్రస్తుత మంత్రి, మాజీమంత్రి ఇరువురిపై వైసిపి, డిడిపి సభ్యులు పరస్పర ఆరోపణలతో కౌన్సిల్ సమావేశం ముగిసింది.



మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని

# శ్రీ మహిషాసుర మర్ధినిగా దర్శనమిచ్చిన అమ్మవారు

యడ్లపాడు, అక్టోబర్ 4, ప్రభాతవార్త : దసరా శరన్నవరాత్రులలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని పార్వతీ దేవి అమ్మవార్లు శ్రీ మహిషాసుర మర్ధిని అలంకారంతో దర్శనమిచ్చారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో నవమి రోజున శ్రీ అమ్మవారు శ్రీమహిషాసురమర్ధినిదేవిగా దర్శనమిస్తారని, అశ్వయుజ శుద్ద నవమి రోజు అమ్మ శ్రీమహిషాసురమర్ధినిదేవిగా అవతరించి దుష్ట శిక్షణ రక్షణ చేయటంతో ధర్మ విజయానికి సంకేతంగా అశ్వయుజ శుద్దనవమినే మహర్నవమి గాభక్తులు ఉత్చవం జరుపుకొంటారు. సింహ వాహనాన్ని మహాశక్తి రూపంతో ఈ రోజన అమ్మవారు దర్శనమిచ్చిందని పండితులు తెలుపుతున్నారు. మహిషాసురుడనే రాక్షనుడిని సంహరించిన అమ్మను మహిషాసుర మర్ధినీదేవిగా పూజిస్తే శత్రుభయం తొలగిపోయి సకల విజయాలు కలుగుతాయి. అమ్మను పూజిస్తే సకల దేవతలను పూజించిన ఫలితం లభిస్తుంది. అమ్మవారికి నివేదనగా చిత్రన్నం(పులిహోర) గారెలు, వడపప్పు, పానకం సమర్పించి అనంతరం భక్తులకు పంపిణీచేయటం జరిగిదని అన్నారు. ఉదయం నుండే భక్తులు అధికంగా పాల్గొన్ని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.





# బైక్ దొంగ అరెస్ట్

**: 9 వాహనాలు స్వాధీనం**

**గుంటూరు క్రైం, అక్టోబరు 4, ప్రభాతవార్తః**

గుంటూరు మార్కెట్ కూడల్లో చాకచక్యంగా బైక్‌లను చోరీచేసిన వ్యక్తిని మంగళవారం లాలాపేట పోలీసులు అరెస్ట్ చేశారు. అతనినుంచి 9 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం గణపవరం గ్రామానికి చెందిన జంపాని చైతన్యరాజు వృత్తి రీత్యా టాపీ పనులు చేస్తూఉంటాడు. చెడు అలవాట్లకు బానిస కావడంతో తేలికగా డబ్బులు సంపాదించడం కోసం చోరీలను ఎంపిక చేసుకున్నాడు. స్టేషన్ పరిధి కాయకూరల మార్కెట్ ప్రాంతంలో బైక్‌లను చోరీచేసేవాడు. బాధితులు వరుసగా స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో తూర్పు విభాగం డీఎస్పీ సీతారామయ్య ఆదేశాల మేరకు సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో సిబ్బంది రంగంలోకి దిగారు. అగంతకుని కోసం మాయబజార్ ప్రాంతంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇతను తప్పించుకొని పారిపోవడానికి ప్రయత్నించడంతో ఎస్సై విజయ్‌కుమార్ సిబ్బంది పట్టుకొని అరెస్ట్ చేశారు. ఇతని నుంచి 9 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. వాటి విలువ సుమారు రూ.1.5లక్షలు ఉంటుందని ఆయన వివరించారు.

# కాళీమాత అలంకరణలో అమ్మవారు

దుర్గి, అక్టోబర్ 4, ప్రభాతవార్త : అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారిని మంగళవారం కాళీమాత అలంకరణలో భక్తులకు దర్శనం ఇపి ్పంచారు. శ్రీదేవి శరన్నవరాత్రుల్లో మహోత్సవాలలో భాగంగా అమ్మవారిని నిమ్మకాయలతో కాళీమాతగా అలంకరించారు. కార ్యనిర్వహణాధి కారి శ్రీగిరిరాజు నరసింహబాబు దంపతులతో పాటు పలువురు పుణ్యదంపతులు పీటలమీద కూర్చొని వేద మంత్రాలతో చండిహోమం నిర్వహించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం అమ్మవారి పల్లకిసేవ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో పలు ఆధ్యాతి ్మక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర ్వహించారు. ఈవో నరసింహబాబు పర్యవేక్షణలో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.



# శ్రీవల్లి హోమియో కేర్ ఆసుపత్రి ప్రారంభం

**చిలకలూరిపేట, అక్టోబరు4,ప్రభాతవార్త:**

పట్టణంలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురుగా ఉన్న అమ్మ దంత వైద్యశాల పై భాగంలో నూతనంగా డాక్టర్ పువ్వాడ సునీల్ కుమార్ యండి హెచ్‌యం నెలకొల్పిన శ్రీవల్లి హోమియో కేర్ ఆసుపత్రిని మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్ డిపార్ట్‌మెంట్ లో భాగమైన హోమియో వైద్యాన్ని వాడితే ఎటువంటి సైడ్ ఎఫెక్ట్‌లు లేకుండా ఉంటుందని, భారతీయ సాంప్రదాయ వైద్యంలో భాగమైన హోమియో వైద్యంను అందరూ ఆదరించిలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఆవోపా ఉపాధ్యక్షుడు పొట్టి శ్రీరాములు, డాక్టర్ పేర్ని కృష్ణమోహన్, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది నన్నెబోయిన శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దోగిపర్తి సాయిబాబు, మురళీకృష్ణ, ప్రతిమ, కాం గ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ, మోడరన్ విద్యాసంస్థల డైరక్టర్ చేబ్రోలు మహేష్, రాజుగారు, మురికిపూడి ప్రసాద్, కోటకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

# బొప్పూడి కొండపై గ్రానైట్ అక్రమ తవ్వకాల పరిశీలన

**చిలకలూరిపేట, అక్టోబరు4,ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి సమీపంలో చారిత్రాత్మక స్వామి ఆలయం ఉన్న కొండపై గ్రానైట్ తవ్వకాలను భూగర్బ గనుల శాఖ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్



విజయకుమారి మంగళవారం పరిశీలించారు. నిభంధనలు పాటించకుండా తవ్వకాలు చేస్తున్నందున పనులు నిలిపివేయాలని ఆమె ఆదేశించారు.

# ప్రశాంతి వృద్ధాశ్రమంలో అన్నదానం

**చిలకలూరిపేట, అక్టోబరు4,ప్రభాతవార్త:**

పట్టణానికి చెందిన జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సోసైటి సభ్యులు మంగళవారం నరసరావుపేట రోడ్‌లో ఉన్న ప్రశాంతి వృద్దాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్బంగా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎజిపి దాసరి చిట్టిబాబు మాట్లాడుతూ రెండు




సంవత్సరాల కాలంలో వృద్దులు,బాలలు, విద్యార్థులకు, ప్రతినెల రెండు కార్యక్రమాలు తగ్గకుండా సహయ కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. సంస్థ అధ్యక్షురాలు దాసరి ధనలక్ష్మీ తోపాటు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలతోటి వినయ్‌కుమార్, గేరా యాకోబు, పొనుగుబాటి బుల్లిబాబు, బెజ్జం రవి, డి బ్రహ్మం, జెర్రిపోతుల బుల్లిబాబు, నలమాల దానయ్య, జర్రిపోతుల కరుణామయ, దొడ్డ వసంతరావు, కుల్లి రాజేష్, బత్తుల విక్రమ్, పలతోటి రాకేష్, మున్నలూరి గోపి, దామెర్ల రవికుమార్ పాల్గొన్నారు.

# సూర్యలంక విషాద ఘటన బాధాకరం

## -టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ

**బాపట్ల, అక్టోబర్4, ప్రభాతవార్త:**
సూర్యలంక సముద్రతీరంలో మంగళవారం జరిగిన విషాద సంఘటన బాదాకరం అని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడ నుంచి వచ్చిన సూర్యలంక బీచ్‌కు విహార యాత్రకు వచ్చిన యువకులు ప్రమాదవశాత్తు గల్లంతై మృతి చెందటం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి అత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని కోరుతున్నానన్నారు. వారి మరణాన్ని తట్టుకునే శక్తి వారి కుటుంబ సభ్యులకు ఇవ్వాలన్నారు. విహార యాత్రకు వచ్చేవారు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహిరించి కుటుంబాలనుశోక సముద్రంలో ముంచోదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తీరంలో గజ ఈతగాళ్ళతో నిరంతరం పర్యవేక్షణ ఉండేదని కాని ఈ ప్రభుత్వం వచ్చాక వారికి జీతాలు ఇవ్వక నిర్లక్ష్యం చేశారన్నారు. అధికారులు తక్షణమే గజ ఈతగాళ్ళనునియమించి తీర ప్రాంతంలో గస్తీ పహారా పెంచాలన్నారు. ప్రభుత్వం అందుకు తగిన నిధులు ఏరా ్వటు చేయాలని డిమాండ్ చేశారు.


టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ

# తీరంలో ప్రమాదాలు జరుగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు

**బాపట్ల, అక్టోబర్4, ప్రభాతవార్త:** సూర్యలంక బీచ్‌లో ప్రమాదాలు జరుగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారంఅమె విలేకరులతో మాట్లాడుతూ సూర్యలంక సముద్రతీరంలో ఈతకువెళ్ళి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సముద్రతీరంలో ప్రమాదాలు జరగకుండా 24 గంటల పాటు పటిష్టమైన పోలీసు భద్రత ఏరా ్వటు చేశామన్నారు. సముద్రంలో ఈతకు వెల్లి ప్రమాదాలకు గురైన వారిని రక్షించడానికి వైద్య సేవలు అందించడానికి తుఫాన్ షెల్టర్‌లో 2.5లక్షల రూపాయలతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశామన్నారు. మెడికల్ కా ్యంపు లో 24గంటల పాటు రెండు షిఫ్టుల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని అమె తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

# బాపట్ల కో అపరేటీవ్ అర్బన్‌బ్యాంకు వైఎస్‌చైర్మన్‌గా నరాలశెట్టి ప్రకాషరావు

## -బ్యాంకు అబివృద్ధికి తన వంతు కృషి చేస్తా

**బాపట్లరూరల్, అక్టోబర్4, ప్రభాతవార్త:**
బాపట్ల కో అపరేటీవ్ అర ్బన్‌బ్యాంకు వైస్‌చైర్మన్‌గా వైసిపి పట్టణ అద్యక్షులు, మాజి మున్సి పల్ ఇన్‌చార్జ్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాషరావు ఏకగ్రీవంగా ఎంపికైయ్యారు. స్థానిక కో అపరేటీవ్ అర్భన్‌బ్యాంకులో బ్యాంకు ఉపాద్యక్ష పదవకి ఎన్నికను మంగళవారం నిర్వహించారు. ప్రస్తుతం బ్యాంకు వైస్ చైర్మన్ విదులు నిర్వహిస్తున్న కొండూరి రామకృష్ణారెడ్డి తన అనారోగ్య పరిస్థుతుల కారణంగా తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామానూ బ్యాంకు చైర్మన్ కొల్లిపర సత్యనారాయణ అమోదించి ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నరాలశెట్టి



ప్రకాషరావు ను చైర్మన్ కొల్లిపర సత్యనారాయణ, డైరెక్టర్ బోమ్మిశెట్టి హరినాద్ మురళీలు ప్రతిపాధించగా మరో డైరెక్టర్ అనంత నగేష్‌బాబు బలపర్చడంతో ఆయన ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. బా ్యంకు ఉపాధ్యక్ష పదవికి రెండోసారి నరాలశెట్టి ప్రకాషరావుఎంపికయ్యారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో బ్యాంకు చైర మ్‌న్ సత్యనారాయణ మాట్లాడుతూ అర్బన్‌బ్యాంకు 1941లో ప్రారంబించటం జరగిందని అప్పటినుంచి ఖాతాదారులకు విశేష సేవలు అందిస్తుందన్నారు. బ్యాంకు వడ్డీరేట్లను 15నుంచి 13 శాతానికితగ్గించామన్నారు. అదే విధంగా తమబ్యాంకు నుంచిఅర్హత ఉన్నవారికిరూ. 10లక్షలవరకు రుణాన్ని అందిస్తున్నామనిఆయన తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన అభినందనసభలో నూతనంగా ఎంపికైన నరాలశెట్టి ప్రకాషరావు మాట్లాడుతూ గత 20 సంవత్స రాలుగా అర్భన్‌బ్యాంకుగా తానుపనిచేశానన్నారు. నేడు వైస్ చైర్మన్‌గా ఎంపిక అవ్వడం తనకు ఎంతగానో అనందంగా ఉందన్నారు. బ్యాంకు అభివృద్ధిలో భాగంగా పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాల వారికి కూడా రుణ సదుపాయం అందిస్తామని ఆయన తెలిపారు. బ్యాంకు అభివృద్ధికి తనవంతు కృషిచేస్తామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రకాష్‌ను పలువులు పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్‌లు ఇనపగొళ్ళ రంగారావు, లతో పాటు ఆర్మీరవి, రిలయన్స్ కుమార్, బూర్లె అనీల్‌కుమార్, పిల్లి శేఖర్, లక్ష్మీనారాయణ, మాల్యాద్రి, బాషా, వెంకటప్పయ ్య, అంకమ్మరావు, భాషా, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీపై మెగాస్టార్ సానుకూల స్పందన

**మంగళగిరి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** జనసేన పార్టీ పట్ల మెగాస్టార్ చిరంజీవి సానుకూలంగా స్పందించడం పట్ల చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకణాల శంకర్ హర్షం వ్యక్తంచేశారు. మెగాస్టార్ చిరంజీవి ప్రకటనతో రాజకీయాలు ఒక్కసారిగా వెడేక్కాయి. వచ్చే ఎన్నికల్లో ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన జెండా ఎగురుతుందని అన్నారు. నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడు పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అవుతారని కంకణాల శంకర్ పేర్కొన్నారు.



# నాగార్జునసాగర్‌కు పట్టిన శని ఆ చెక్‌పోస్ట్

**విజయపురిసౌత్, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**
వంద మీటర్లు జరపండి సారూ మా ఊరు బాగు పడుద్ది. ఇలా వేడుకుంటుంది మరెవరో కాదు నాగార్జునసాగర్ విజయపురిసౌత్ గ్రామస్తులు, వ్యాపారస్తులు. తెలంగాణ నుండి వచ్చే వందలాది మంది పర్యాటకులకు తీవ్ర నిరాశ ఎదురౌతుంది. పదుల సంఖ్యలో చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. లక్షల్లో పర్యాటకశాఖ ఆదాయం కోల్పోతుంది. వీటన్నింటికి కారణం ఒకే ఒక్కటి అదే ఆంధ్ర రోడ్డు రవాణా చెక్‌పోస్ట్. పేరుకేమో ప్రపంచ పర్యాటక స్థలం. కార్లు, బస్సులు, వివిధ వాహనాలు వేసుకొని నిత్యం తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి ఆనందంగా పర్యాటక ప్రేమికులు సాగర్ వస్తుంటారు. సొంత వాహనదారులకు ఇబ్బంది ఉండదు. బాడుగకు తెచ్చుకొని వచ్చే యాత్రికులు సైతం లాంచీ స్టేషన్‌కు చేరుకోవాలంటే కొంత ట్యాక్స్ అక్కడ చెక్‌పోస్ట్ నందు చెల్లించి రావాలి. అందుకని చాలా మంది పర్యాటకులు ఇక్కడికి రావాలంటే సుముఖత చూపుతున్నారు. నాగార్జునకొండకు నిత్యం పర్యాటకులు వెళ్తుంటారు. ఆ తర్వాత ఆ పక్కనే నాగార్జునుని ప్రతిమలు ప్రతిబిభించే ఆహ్లాదకరమైన ప్రదేశం అనుపు చూసుకొని ఎత్తిపోతల, జలపాతం తిలకించి అక్కడ జాలు వారుతున్న జలపాత అందాలను చూసి తిరుగుప్రయాణం అవుతారు. ఎప్పుడూ పిల్లలు, పెద్దలతో రద్దీగా ఉండే లాంచీస్టేషన్ కానీ అనుపు, ఎత్తిపోతల ఇప్పునడు ఉందా అనిపించేలా ఉంది. కారణం పర్యాటకులు ఎవరూ కూడా అటు వైపు వెళ్ళకపోవటం, ఇక చిరు వ్యాపారుల సంగతి అంతే సంగతులు. వేలల్లో సరుకులు, తినుబండారాలు తెచ్చుకొని ఎప్పుడు జనం వస్తారా అని ఎదురు చూపులు చూడాల్సిందే. కొంత మంది వ్యాపారులు ఇక్కడి నుండి వలస పోయారంటే ఆలోచించండి. పరిస్థితి ఎంత దుర్భరంగా ఉందో, లాంచీ ఆదాయం పెరగాలన్నా, చిరు వ్యాపారులు బాగుపడాలన్నా అనుపు, ఎత్తిపోతల ఉన్నవి అని చెప్పాలనుకున్నా వీటన్నింటికి ఒకటే పరిష్కారం ఆ ఆంధ్రా రవాణాశాఖ చెక్‌పోస్ట్. దాన్ని ఒక వంద మీటర్లు ముందుకు జరపాలని ప్రజలు, గ్రామస్తులు, పర్యాటకులు, ప్రేమికులు కోరుకుంటున్నారు. ఇకనైనా అధికారులు దీనిపై దృష్టి సారించి ఒక వంద మీటర్లు ఆ ఆర్.టి.ఎ.చెక్ పోస్ట్‌ని జరపండి మహాప్రభో అని వేడుకుంటున్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల


తీరంలో ప్రమాద సంఘటన వివరాలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

# కడలి కల్లోలంలో ఆరు నిండు ప్రాణాలు బలి

**బాపట్ల, అక్టోబర్04, ప్రభాతవార్త:**
ఉన్నత భవిష్యతను చూడాల్సిన విద్యార్థులు వారు, తల్లిదండ్రుల అశయాలు అన్ని అడియాసలయ్యాయి. వారంతా స్నేహితులే తీరంలో సరదాగా గడుపుదామని కలిసి వచ్చిన మిత్రులు అందరూ కలిసి ఒకే సారి మృత్యువాత పడ్డారు. మొత్తం మీద 17 సంవత్స రాలు కూడా నిండని పసి హృదయాలు తీరంలో కల్లోలాల తాకిడికి అవిరిఅయ్యాయి. వారిస్నేహం మృత్యువులో కూడా వీడలేదు, దసరా సెలవులు కావడం వారి పాలిట శాపంగా మారింది. మిత్రులంతా తీరంలో సరదాగా గడుపుదామని విహార యాత్రకు వచ్చిన విద్యార్థులు కడలి కల్లోలం దాటికి ప్రాణాలు కోల్పోవల్సి వచ్చింది. తెల్లవారితే దసరా పండుగ జరుపుకోవల్సిన ఆ ఆరు కుంటుంబాల్లో మృత్యువు వారి విషాదంలోకి నెట్టింది. మృతుల కుంటుంబ సభ్యుల రోదనలతో బాపట్ల ఎరియావైద్యశాల అంతా మార్మోగింది. భవిష్యత్‌లో ఎన్నో ఉన్నతస్థానాలకు తమ బిడ్డలు చేరుకుంటారని బావించిన తల్లిదండ్రులకు విద్యార్థుల విహారం విషాదంగా ముగిసింది.
బాపట్ల మండలం సూర్యలంక సముద్రతీరంలో మంగళవారం ఉదయం ఆరుగురు విద్యార్థులు తీరంలో సముద్రస్నానాలు అచరిస్తుండగా ఒక్కసారిగా వచ్చిన అలల తాకిడికి మృత్యువాతపడ్డారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సింగ్‌నగర్‌లోని పైపులవారివీదికి చెందిన ఇంటర్‌విద్యార్థులు బెజ్జం అభి(17), చింతల శిద్దు(17). రాఘవ(17), ప్రభుదాసు(18), పదవ తరగతి విద్యార్థి

> -విహారంలో విషాదం-చిన్న వయస్సులోనే నిండు నూరేళ్లు
> -కడుపు కోతతో కన్నీరు మున్నీరు అవుతున్న తల్లిదండ్రులు
> -మృతుల బందువుల రోధనలతో మార్మోగిన ఏరియావైద్యశాల
> -మృతులంతా విజయవాడకు చెందిన విద్యార్థులే

శాయిమదు(18), తోమ్మిదవ తరగతి విద్యార్థి ఫణి(14), పరిశుద్ద, కైలాష్‌లు బాపట్ల సముద్రతీరంలో సరదాగా గడుపుదామని ఉదయం 6.30 గంటల ప్యాసింజర్ రైలులో బాపట్ల కు వచ్చారు. అందరూకలిసి ఆటోలో సముద్రతీరానికి ఉదయం 8.10 చేరుకున్నారు. తీరంలో సరదాగా స్నేహితులందరూ స్నానాలు అచరిస్తుండగా 7వ తరగతికి చెందిన కైలాష్ మాత్రం తీరం ఒడ్డున కూర్చొన్నాడు. మిగిలిని 7 గురు స్నానాలు అచరిస్తుండగా 9.10 నిమషాలకు ఒక్కసారిగా వచ్చిన పెద్ద అలల తాకిడికి వారందరూ తీరంలోకి కొట్టుకుపోయారు ఈ విషయాన్ని గమనించిన తీరం ఒడ్డున ఉన్న కైలాష్ పెద్దపెద్ద కేకలు వేయడంతో మెరైన సిబ్బ ంది, మత్స్య కారులు పరిశుద్దను కాపాడారు. మిగిలిని ఆరుగురు విద్యార్థులను రక్షించడానికి చేసినప్రయత్నాలు విఫలమై తీరంలో కొట్టుకుపోయారు. తీరంలో కొట్టుకుపోయిన ఆరుగురిలో బెజ్జం అభి, శాయిమధు, చింతల సిద్దుల మృత దేహాలు బయటకు కొట్టుకు వచ్చాయి. మిగిలిని ముగ్గురు ప్రభుదాసు, రాఘవ, ఫణిల మృత దేహాల కొసం మెరన్, పోలీసుసిబ్బంది కలిసి గజ ఈతగాళ్ళ సహాయంతో గాలింపు చర్యలు కోనసాగిస్తున్నారు. ఈ మేరకు బాపట్ల డిఎస్పీ ఆతిన శ్రీనివాసరావు అధ్వర్యంలో బాపట రూరల్‌సిఐ వేణుగోపాల్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని మృత దేహాలను ఏరియా వైద్యశాలకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

**పోలీసు సూచనలు, జాగ్రత్తలు పాటిస్తూ విహార యాత్రలు జరుపుకోవాలి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్:**
పోలీసుల సూచనలు, జాగ్రత్తలు పాటిస్తూ బాపట సముద్రతీరంలో సముద్రస్నానాలు అచరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. సూర్యలంకం సముద్రతీరంలో ఆరుగురు విద్యార్థులు తీరంలో గల్లంతైన విషయాన్ని తెలుసుకున్న ఎస్పీ వకుల్ జిందాల్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును తమ సిబ్బ ంది, స్థానికులనుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా సముద్రతీరానికి వచ్చే పర్యాటకులు పోలీసు ల సూచనలు, నిబంధనలుపాటిస్తూ సముద్రస్నానాలు అచరించాలన్నారు. క్షేమంగా తీరానికి ఏవిదంగావస్తారో విహార యాత్ర ముగించుకుని గమ్యస్థానానికి కూడా క్షేమంగా వెల్లాలన్నారు. ఇప్పటికే తీరంలో పోలీసు గస్తీ ముమ్మరం


తీరంలో ప్రాణాలు కోల్పోయిన బెజ్జం అభి, చింతలసిద్దుల మృతదేహాలు, మృతుడు శాయిమధు

చేశారమన్నారు. తీరంలో జరిగిన సంఘటనలో విద్యార్థులకు లోతుకు వెళ్ళవద్దని తమ సిబ్బ ంది హెచ్చరించారని కాని వారి మాటలను లెక్కచేయకుండా వేరే ప్రాంతానికి వెళ్ళి స్నానాలుఅచరిస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుందన్నారు. ఈ సంఘటనతో మృతుల తల్లిదండ్రులకు విషాదం నింపిందన్నారు. అందువలన తీరానికి వచ్చే యాత్రికులు పోలీసుల సూచనలు తప్పకుంగా పాటించాలని ఆయన కోరారు. తీరంలో ఒక్కసారిగా ఆరుగురు విద్యార్థులు మృత్యువాత పడటం చాలా బాధాకరమైన విషయమన్నారు. తీరంలో ఇటువంటి సంఘటను పురనావృతం కాకుండా ప్రత్యేక చర్యలు చెపట ్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

**ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఆరుగురి నిండు ప్రాణాలు బలి:**
ప్రభుత ్వ నిర్లక్ష్యంతో ఆరుగురి చిన్నారుల నిండు ప్రాణాలు తీరంలో అలల తాకిడికి బలైపోయాయి. బాపట్ల సముద్రతీరమైన సూర్యలంక సముద్రతీరం రెండు తెలుగు రాష్ట్రాలకు అనువైన పర్యాటక ప్రాంతం, అంతేకాకుండా రవాణా సౌకర్యంగా ఉండటంతోపాటు, అన్ని మౌళిక సదుయాపాయలు పర్యాటకులకు అందుబాటులో ఉండటం వలన పర్యాటకులు అధిక సంఖ్యలో బాపట్ల సముద్రతీరానకి వస్తూంటారు. శని, అదివారాలతో పాటు, పండుగ సమయాల్లో కూడా పర్యాటకులు అధికసంఖ్యలో తీరానికి చేరుకుని ఎంతోఉల్లాసంగా గడుపుతారు. గతంలో తీరానికి సేవలు దినాల్లొ, కార్తీక పౌర్ణమి రోజుల్లో వచ్చిన పర్యాటకులు తీరంలో వచ్చిన అలల తాకిడికి అనేకమంది మృత్యువాత పడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇటువంటి సంఘటలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం బాపట్ల జిల్లా గా అవతరించిన అనంతరం తీరంలో ఇటువంటి సంఘటలనుజరుగకుండా పర్యాలకులను కాపాడటానికి సుమారు 10 మంది గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి తీరంలో మరణాల సంఖ్య గణనీయంగా తగ్గింది. అదే విధంగా అలల తాకిడికి లోపలకి కొట్టుకుపోతున్న అనేకమందిని గజ ఈతగాళ్ల వారి ప్రాణాలను కాపాడారు. ప్రాణాలు కాపాడిని గజ ఈతగాళ్ళకు ఉన్నత అధికారులు అభినందనలు కూడా తెలిపారు. కాని గజ ఈతగాళ్ళకు ఇవ్వాల్సి వేతనాలు సరిగా ఇవ్వక పోవడంతో అధికారులు గత 10 రోజుల క్రితమే నిలుపుదల చేశారు. ప్రభుత్వం గజ ఈతగాళ్ళను కోనసాగించినట్లయితే ఎంతోఉన్నత భవిష్యత్తు ఉన్న విద్యార్థుల ప్రాణాలను కోల్పోయేవారు కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరంలో గజ ఈతగాళ్ళ ను ఏర్పాటు చేయాలని పర్యాటకులు, స్థానికులు కోరుతున్నారు.

**మృతుల కుటుంబాలకురూ. 10లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వం అందించాలి:**
మృతుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారాన్ని అందించాలని సిపిఎం రా ష్ట్ర నాయకులు డి. రమాదేవి ప్రభుత్వాన్ని కోరారు. తీరంలో ఆరుగురు విద్యార్థులు మృత్యువాత పడిన సంఘట గురించితెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. రమాదేవి బాపట్ల ఏరియా వైద్యశాలల్లో ఉన్న మృత దేహాలను పరిశీలించి మృతుల కుటుంబ సభ ్యలను పరామర్శించి వారికి తమ ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ తీరంలో జరిగిన ఈ సంఘటనలో మృతులంతా పేద కుటుంబానికి చెందిన వారేనన్నారు. అందువలన ఈ సంఘటనలో నిబందనలు చూడకుండా మృతుల కుటుంబాలకు ఒక్కోరికి రూ. 10లక్షల


మృతుల కుంటుబాలకు నష్ట పరిహారాన్ని ఇవ్వాలని ఆర్‌డివో రవీందర్, డిఎస్పీ శ్రీనివాసరావునుకోరుతున్న సిపిఎం రాష్ట కార్యవర్గసభ్యులు డి. రమాదేవి

నష్టపరిహారాన్ని అందించాలన్నారు. సేలవులు, పండుగల సందర్భంగా తీరానికి అధిక సంఖ్యలో పర్యాటకులువస్తుంటారు అందువలన తీరంలో పటిష్టమైన బందోబస్తు చర్యలు చెపట్టాలని అమె కోరారు.
బాపట్ల సముద్రతీరంలో ఆరుగురు విద్యార్థులు మృత్యువాత పడటంతో బాపట్ల పట్టణం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. తీరంలో విద్యార్థుల ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని తెలుసుకున్న ఎస్పీ వకుల్ జిందాల్, ఆర్‌డివో రవీందర్, డిఎస్పీ ఎ. శ్రీనివాసరావు, రూరల్ సిఐ వేణుగోపాల్‌రెడ్డిలు తీరానికి చేరుకుని సంఘటన వివరాలనుతెలుసుకున్నారు. తీరంలో కొట్టుకుపోయిన విద్యార్థుల మృతదేహాల కోసం గజ ఈతగాళ్ళతో గస్తీ నిర్వహించారు. తీరానికిచేరుకున్న ముగ్గురి మృతదేహాలను ఏరియా వైద్యశాలల్లో పోస్టుమార్టమ్ నిర్వహించి మృత దేహాలను వారిబందువులకు అప్పగించారు.

# జర్నలిస్టుల సేవలు మరువలేనివి

## --సీనియర్ పాత్రికేయులు, ముఖ్యఅతిధులకు ఘన సత్కారం

**మంగళగిరి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :**
నిత్యం సమాజంలో జరిగే సంఘటనలను, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు జర్నలిస్టులు ప్రజలకు, పాలకులకు, అధికారులకు చేరవేస్తూ ఉంటారని, ఈ నేపధ్యంలో వారి సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ, మాజీమంత్రి మురుగుడు హనుమంతరావు అన్నారు. నగరంలోని ఐబిఎన్ భవన్ ప్రెస్ క్లబ్ మంగళగిరి ద్వితీయ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని ముగింపు సభను ప్రెస్‌క్లబ్ ఎదుట నిర్వహించారు. ఈ సభకు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఇదుమకంటి వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత వహించగా, ప్రెస్ క్లబ్ గౌరవసలహాదారులు వానపల్లి బ్రహ్మనాయుడు ముఖ్యఅతిధులను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ్స హనుమంతరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ పాత్రికేయులు సామాజిక దృక్పధంతో ముందుకు వెళుతూ తమ విలువైన సేలను సమాజానికి అందిస్తున్నారని కొనియాడారు. వారి సేవలకు గుర్తింపుగా ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఇళ్ళ స్థలాలను కేటాయించి జర్నలిస్టు కాలనీగా నామకరణం చేసే యోచనలో ఉన్నారని తెలిపారు. ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహనరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని.. అదేవిధంగా జర్నలిస్టు కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే విషయంలో తన సహకారం ఎప ్పుడూ ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో నలిగిపోతున్న జర్నలిస్టులకు ఐబిఎన్ భవన్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా, సాంస్కృతిక పోటీలు మానసికంగా ఎంతో ఉలా ్లసాన్ని అందించాయనడంలో ఏ సందేహం లేదన్నారు. జర్నలిస్టులకు ఏ సహకారం కావాలన్నా తాను అందిస్తానని హామీ ఇచ్చారు. వైసీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి మాట్లాడుతూ మంగళగిరి, దుగ్గిరాల తాడేపల్లి జర్నలిస్టులు హాజరైన ఈ కార్యక్రమానికి తాను ముఖ్య అతిధిగా రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.

**-- సీనియర్ పాత్రికేయులకు సత్కారం**
విధి నిర్వహణలో 25ఏళ్ళు పూర్తిచేసుకున్న సీనియర్ పాత్రికేయులను ఐబిఎన్ ప్రెస్‌క్లబ్ ఆద్వర్యంలో శాలువా, బోకేలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు హర్షం వ్యక్తంచేశారు. సీనియర్ పాత్రికేయులు సింహాద్రి శ్రీనివాసరెడ్డి వానపల్లి బ్రహ్మనాయుడు, కొలికపూడి రూపస్, ఎం. సిరిబాబు, కూరపాటి మురళీరాజు, ఈపూరి రాజారత్నం, తాడిబోయిన నాగేశ్వరరావులను



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు విజేతలకు బహుమతులు అందజేస్తున్న ముఖ్యఅతిధులు సీనియర్ పాత్రికేయులను సత్కరిస్తున్న చిత్రం

సత్కరించారు. అదేవిధంగా తాడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, దుగ్గిరాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కర్ణ తదితరులను సత్కరించారు.

**--విజేతలుగా నిలిచిన జర్నలిస్టులకు బహుమతుల ప్రధానం**
ఐబిఎన్ భవన్ ప్రెస్ క్లబ్ ద్వితీయ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని గతనెల 20 నుంచి ఈనెల 2వ తేది వరకు క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించరు. పోటీల్లో విజేతలుగా నిలిచిన పాత్రికేయులకు ముఖ్యఅతిధుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. క్విజ్ పోటీల్లో విన్నర్ రాము, రన్నర్‌గా సిరిబాబు, చెస్ పోటీల్లో కృష్ణ, పాటల పోటీల్లో బత్తుల సాంబశివరావు, వక్తృత్వ పోటీల్లో ప్రెస్‌క ్లబ్ అధ్యక్షులు ఇదమకంటి వెంకటేశ్వరరెడ్డి, రన్నర్‌గా బత్తుల సాంబశివరావు. క్రికెట్ పోటీల్లో ఎలక్ట్రానిక్ మీడియా టీమ్ సభులు విజయం సాధించారు. షటిల్ ఫోటల్లో రాము ప్రథమస్థాని, నాయుడు నాగరాజు ది ్వతీయ స్థానం సాధించారు. క్యారమ్స్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బందెల దయాకర్ విజయం సాధించారు. వీరందరికి ముఖ్యఅతిధులు బహుమతులు అందజేశారు. సాంగ్స్ పోటీల్లో విజేతగా నిలిచిన బత్తుల సాంబశివరావుకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఐ వెంకటేశ్వరరెడ్డి రూ. 1,116లు నగదు బహుమతిని అందజేశారు. ఇటీవల ఏఎన్‌యులో జరిగిన క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన జర్నలిస్టు ఎం. మసా ్తన్ కుమారుడు మధుబాబుకు వచ్చిన మెడల్ సర్టిఫికేట్‌ను ఎమ్మెల్సీ ్స చేతుల మీదుగా అందజేయించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి తహసీల్దార్ జివి రామ్‌ప్రసాద్, పట్టణ సీఐ బి అంకమ్మరావు, తెలుగుదేశం పార్టీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జీ జగ్గారపు శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం

## బొడ్డు పేగుకు బదులు చిటికెన వేలు కట్ చేసిన వైనం

**మాచర్ల టౌన్, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఆసుపత్రిగా పలు అవార్డుల వచ్చాయి. అటువంటి వైద్యశాలలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా అప్పుడే పుట్టిన ఓ చిన్నారికి బొడ్డు కొయ్యబోయి వేలు కట్‌చేశారనే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత 30వ తేదిన స్థానిక ప్రభుత్వాసుపత్రిలో స్వరూప అనే గర్భిణి కాన్పు కోసం చేరింది. బాబుకు జన్మనిచ్చింది. తల్లి స్పృహలోకి రాకముందే బొడ్డు కోసే క్రమంలో సిబ్బంది పసికందు కుడిచేతి చిటికెన వేలు కోసేశారు. అనంతరం బాబును గుంటూరు జిజిహెచ్‌కు తీసుకెళ్ళారు. అక్కడ పరీక్షించిన అనంతరం ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. తల్లి, బంధువులు వైద్యులను వివరణ కోరగా వేలు ఎలా కట్టైందో తెలియదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారన్నారు. గుంటూరులోను వైద్యులు నిర్లక్ష్యంగా చూశారన్నారు. రాత్రి 9గం॥ల వరకూ కూడా బాలింతనని కూడా చూడకుండా ఇబ్బందులకు గురిచేశారన్నారు. ఇదేమని అడిగితే నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్తే రూ. 9వేల డబ్బులు అడిగారన్నారు. తాము పేద వారిమని చెప్పినా మీకు చేతనైంది చేసుకోండంటూ తమను నిర్లక్ష్యంగా చూస్తున్నారన్నారు. బాలింత అనారోగ్యంకు గురైందని, రాత్రి సమయంలో హైదరాబాద్‌కు వెళ్ళాలని సలహా యిస్తున్నారన్నారు. శస్త్ర చికిత్స చేసి అతికిస్తామని వైద్యులు తెలిపారన్నారు. దీని పై వైద్య విధాన పరిషత్ పల్నాడు జిల్లా సమన్వయకర్త డాక్టర్ బివి రంగారావును




వివరణ కోరగా కారకులైన పారిశుద్ధ్య కార్మికురాలిని విధులనుంచి తొలగించినట్లు పేర్కొన్నారు. సమగ్ర విచారణ జరుపుతామన్నారు. వైద్య చికిత్స చేసింది వైద్యులా, వైద్య సిబ్బందా, పారిశుధ్యకార్మికురాలా అనే అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. వైద్యం చేసింది పారిశుద్ధ్య కార్మికురాలైతే ప్రభుత్వాసుపత్రిలో వైద్యం, వైద్యులు రోగుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థమౌతుందని రోగులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెనుకబడిన పల్నాటి ప్రాంతంలో ఎక్కువగా ఆర్థిక స్థోమత లేనివారు ఉన్నారు. ఇలాంటి వారికి ప్రభుత్వ వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించటం ఎంత వరకూ సబబని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయలు వేతనాలు తీసుకుంటూ నిర్లక్ష్యం చేసే వారి పై ప్రభుత్వం, ఉన్నతాధికారులు గట్టి చర్యలు తీసుకోకపోతే ఇలాంటివి పునరావృతం అయ్యే అవకాశాలున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.

# త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్న రాష్ట్ర సమాచార కమిషనర్

**నరసరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామిని మంగళవారం రాష్ట్ర సమాచార కమిషనర్ కాకర్ల చెన్నారెడ్డి కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ వేమూరి గోపి, ఆలయ అధికారి నాగిరెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. కమిషనర్ చెన్నారెడ్డి కుటుంబసభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోటప్పకొండలో వెలిసిన శ్రీ త్రికోటేశ్వరస్వామి ఎంతో మహిమకలిగిన స్వామి అని తెలిపారు. చరిత్ర కలిగిన కోటప్పకొండ దేశంలోనే ప్రముఖ శైవక్షేత్రంగా వెలుగొందుతుందని కమిషనర్ చెన్నారెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.



త్రికోటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న రాష్ట్ర సమాచార కమిషనర్ కాకర్ల చెన్నారెడ్డి

# చంద్రబాబు మినీమహానాడుకు ఏర్పాట్ల పరిశీలన

**నరసరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామ పొలాల్లో ఏర్పాటు చేయనున్న మినీమహానాడు వేదిక, బహిరంగ సభ స్థలాన్ని తెదేపా నాయకులు పరిశీలించారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న తెదేపా నాయకులు

అరవింద్‌బాబు, మాజీ ఎంపిపి నాగోతు శౌరయ్య, గోనుగుంట్ల కోటేశ్వరరావు, కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి, కొట్టా కిరణ్, గొట్టిపాటి జనార్ధన్‌బాబు తదితరులు పరిశీలన చేసి మాట్లాడారు. మినీమహానాడుకు నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లా గ్రామ గ్రామం నుండి వేలాదిగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. అందుకు అనుగుణంగా చంద్రబాబునాయుడు ప్రసంగించే వేదిక ఏర్పాటుతో పాటు ప్రజలకు కూర్చునేందుకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. దీంతో పాటు హాజరయ్యేవారికి అల్పాహారం, మజ్జిగ, మంచినీరు, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చర్చించారు. తొలిసారిగా నిర్వహించే మినీమహానాడుకు ఇప్పటి నుండే అన్నివర్గాల నుండి మంచి స్పందన కనిపిస్తుందన్నారు. కూర్చునేందుకు పది వేల కుర్చీలు ఏర్పాటు చేయాలని, వేదిక ముందు భాగాన సెక్యూరిటీ, మీడియా పాయింట్ ఉండే విధంగా చూసుకోవాలని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సూచించారు.

# దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**

తెలుగువారికి ముఖ్యమైన పండుగలలో ఒకటైన దసరా పర్వదినం అందరికీ మంచి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిషాసురుని సంహరించి అమ్మవారు సింహ వాహనాన్ని అధిష్టించి ఆయుధాలతో భక్తులకు దర్శనమిచ్చిన మహా పర్వదినమని తెలిపారు. సఖల దేవతల అంశలతో మహాశక్తి స్వరూపంగా అమ్మ దర్శనమివ్వడం జరుగుతుందన్నారు. ఆ తల్లిని పూజిస్తే సకల దేవతల అనుగ్రహం కలుగుతుందన్నారు. సర్వ కార్యాల్లో విజయం సిద్ధించాలని, పాడి పంటలతో, సుఖ సంతోషాలతో ప్రజలు వర్ధిల్లాలని పండుగ శుభాకాంక్షలను ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

# ఘనంగా ముక్త్యాలరాజు జయంతి వేడుకలు

**మాచర్ల టౌన్, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** మానవ నిర్మిత మహాసాగరం నాగార్జున సాగర్ ప్రాజెక్టు లక్షలాది మంది దాహార్తిని తీర్చే నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మించేందుకు మూలపురుషుడు ముక్త్యాలరాజు అని కెసిపి జీఎం బివిఎస్ చౌదరి అన్నారు. మంగళవారం ముక్త్యాలరాజు 105 జన్మదినం సందర్భంగా విజయపురిసౌత్‌లోని ముక్త్యాలరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బివిఎస్ చౌదరి మాట్లాడుతూ ముక్త్యాలరాజు జగ్గయ్యపేటలోని ముక్త్యాల గ్రామంలో జన్మించారన్నారు. ఆయన కృషి లేకుంటే సాగర్ ప్రాజెక్టును ఇక్కడ నిర్మించేవారే కాదన్నారు. పులిచింతల ప్రాజెక్టు కొరకు కృషి చేశారన్నారు. వీరి ఉద్యమానికి సహాయకారులుగా ఆచార్య ఎంజి రంగా, మోటూరి సత్యనారాయణ, వావిలాల గోపాల కృష్ణయ్య, కెఎల్‌రావు, కోనేరు కన్నయ్య, గుర్రం మల్లయ్య, వట్టికొండ రామయ్య చౌదరి, ఘంటా వెంకయ్య తదితరులున్నారు. చుట్టు పక్కల గ్రామాల స్థానిక నాయకులు వీరికి సహాయంగా నిలిచారన్నారు. ఈ పొలాలన్నీ బంజరు భూములుగా ఉండేవన్నారు. అవి ఈ రోజున సిరులు పండించే బంగారు భూములుగా మారాయన్నారు. పల్నాడు, ప్రకాశం,ఖమ్మం, నల్గొండ జిల్లాల ప్రజలు సాగర్ జలాలతో బంగారు పంటలు పండించుకొని సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ముక్త్యాలరాజు కృషి ఫలితమేనని చెప్పవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, కె ఆనందరెడ్డి, కె రామ కోటేశ్వరరావు, ఎన్‌సిఎస్‌వి రాజు, ఎస్ వెంకటేశ్వరరావు, ఎస్ రామ్‌రెడ్డి, బి శ్రీనివాసరావు, ఎం శేషంరాజు, ఎ చంద్రశేఖర్, ఎఎస్ ఫణీంద్ర, ఎం శ్రీనివాసరావు, బి వెంకటేశ్వరరావు, ఓ శివయ్య, జిఎల్ నారాయణ, ఎన్ లక్ష్మయ్య, బి మహేష్ తదితరులున్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకం

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త :**
లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకమని ఆర్డీవో ఎం.శేషిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీవో



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో ఎం.శేషిరెడ్డి

కార్యాలయంలో పిసిపిఎన్‌డిటి యాక్ట్‌పై ఆర్డీవో సమావేశం నిర్వహించారు. సలహా కమిటీ సభ్యులు డాక్టర్ చంద్రశేఖర్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ హనుమకుమార్, శ్రీనివాసరావు, డాక్టర్ మంత్రునాయక్, డాక్టర్ వసు, డాక్టర్ వసంతకిరణ్, షేక్.ఖాజావలి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు తప్పనిసరిగా 1994 చట్టం పరిధిలో ఉండాలన్నారు. స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. అనుమతి లేనివాటిని గుర్తించాలని ఆర్డీవో ఎం.శేషిరెడ్డి సూచించారు.

# ప్రతి ఇంటా సంక్షేమ పథకాల పండుగ

**నరసరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** ప్రతి ఇంటా సంక్షేమ పథకాల పండుగను సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.



కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఉండవల్లి శ్రీదేవి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

మండలంలోని ఇక్కుర్రు గ్రామంలో తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాల వివరాలను తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, శ్రీదేవి మాట్లాడారు. అభివృద్ధి ఒక వైపు, సంక్షేమం మరో వైపు రాష్ట్రంలో పరుగులు పెడుతున్నాయన్నారు. ప్రతి ఇంటికి రూ.3 నుండి రూ.5 లక్షల లబ్ది చేకూరిందని తెలిపారు. ఇంటి పట్టాతో పాటు ఇళ్ళు కట్టుకునేందుకు ప్రభుత్వం రూ.1.80 లక్షలు ఇస్తుందన్నారు. అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, ఆసరా, నాడు-నేడు వంటి ఎన్నో పథకాలు ప్రజలకు అత్యధికంగా లబ్దిని కల్పిస్తున్నట్లు తెలిపారు. గర్వంగా ఓటు అడిగే హక్కు వైకాపా కు మాత్రమే ఉందన్నారు. ప్రతి ఇంటి నుండి సానుకూలమైన స్పందన వస్తుందని ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉండవల్లి శ్రీదేవిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చిట్టిబాబు, గ్రామ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతీ దేవాలయంలో దసరా ఉత్సవాలు

**నరసరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** వినుకొండ రోడ్డులోని బైపాస్ జంక్షన్‌లో వేంచేసియున్న శ్రీ జ్ఞాన సరస్వతీ (శక్తిపీఠం) దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. 7వ రోజు మంగళవారం అమ్మవారు మహిషాసుర మర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఆవరణలో చండీహోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అన్నపూర్ణయ్య సిద్ధాంతి మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో ఎక్కడా లేని విధంగా ఒకే చోట ప్రసిద్ధిచెందిన దేవాలయాలు ఈ ఆలయంలో ఉన్నాయన్నారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, అలంకరణలు జరుగుతాయన్నారు. దసరా పండుగ రోజున రాజరాజేశ్వరి దేవిగా అమ్మవారు దర్శనమిస్తారని తెలిపారు. అదే విధంగా అక్షరాభ్యాసాలు కూడా జరుగుతాయని ఆయన తెలియజేశారు.



# ప్రభుత్వ పథకాల లబ్ధికి అర్హతే ప్రామాణికం

## ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**వినుకొండ, అక్టోబర్4, ప్రభాతవార్త:** ఎటువంటి వివక్ష లేకుండా అర్హతే ప్రామాణికంగా వైకాపా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. శావల్యాపురం మండలంలోని ఇర్లపాడు గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి నవరత్నాల ద్వారా అందించిన లబ్ధి వివరాలను ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దసరా శుభాకాంక్షలు.....

**వినుకొండ, అక్టోబర్4, ప్రభాతవార్త:** పల్నాడు, వినుకొండ ప్రజానీకానికి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.ఈ ఆంజనేయులు దసరా పండగ పురస్కరించుకొని పండగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజలకు దసరా ఎంతో ప్రత్యేకమైన పండగని చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా అని ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# వినుకొండ అభివృద్ధికి ఎమ్మెల్యే బొల్లా కృషి అభినందనీయం

**వినుకొండ, అక్టోబర్4, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నాయకత్వంలో వేగంగా వినుకొండ అభివృద్ధి చెందడం అభినందనీయమని వైకాపా పెనమనూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు. మంగళవారం వినుకొండ పర్యటన సందర్భంగా ఆయన పట్టణంలోని గిరి ప్రదక్షిణ రోడ్డు, హనుమాన్ నగర్‌లోని శ్రీ కృష్ణుని ఆలయాన్ని స్థానిక వైకాపా నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణుని ఆలయ నిర్మాణాభివృద్ధికి సంబంధించి కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఎంపిపి పగడాల జయశ్రీవెంకట్రామిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, కనమర్తి వెంకట్రావు యాదవ్, లింగారావుయాదవ్, గాలం చెంచయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# బాలుడి వైద్యం కోసం సిఎం నిధులు మంజూరు

**వినుకొండ, అక్టోబర్4, ప్రభాతవార్త:** తలసేమియా వ్యాధితో బాధపడుతున్న మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బాలుడు అశోక్‌బాబుకి మెరుగైన వైద్యం చేయించేందుకు సీఎం వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి రూ. 17లక్షలు మంజూరు చేశారు. ఇటీవల అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవానికి వినుకొండకు విచ్చేసిన వైద్య, ఆరోగ్యశాఖామంత్రి విడుదల రజినికి ఈ బాలుడి అనారోగ్య సమస్యను ఎమ్మెల్యే బొల్లా, కుటుంబసభ్యులు తెలియజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే బొల్లా, మంత్రి విడుదల రజని చొరవతో బాలుడి మెరుగైన వైద్యం కోసం సీఎం నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు ఎమ్మెల్యే బొల్లా, మంత్రి రజినికి, సీఎం జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా దేవీ శరన్నవరాత్రులు

**వినుకొండ, అక్టోబర్4, ప్రభాతవార్త:** శాంతి ఆశ్రమ ట్రస్ట్ హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో మండలంలోని విఠంరాజుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దేవీ శరన్నవరాత్రులు, మహాచండీయాగంకు భక్తులు విశేషంగా పాల్గొంటున్నారు. మంగళవారం అమ్మవారు మహిషాసుర మర్ధిని రూపంలో పూజలు అందుకున్నారు. మాచర్ల టీడీపీ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కృష్ణాజిల్లా పెనమలూరు ఎమ్మెల్యే పార్ధసారధి, మాజీ మంత్రి సిద్ధ రాఘవులు తనయుడు సిద్ద బాలాజీ తదతర ప్రముఖులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పాల్గొన్న భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



# ప్రజా సమస్యలను సిఎం గాలికొదిలేశారు

## తెదేపా జిల్లా అధ్యక్షులు జీ.వి ఆంజనేయులు

**వినుకొండ, అక్టోబర్4, ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధిని, ప్రజా సమస్యలను సీఎం వై.ఎస్ జగన్‌రెడ్డి పూర్తిగా గాలికొదిలేశారని జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీ.వి ఆంజనేయులు దుయ్యబట్టారు. హెల్త్ యూనివర్శిటికి ఎన్టీఆర్ పేరు తొలగింపుకు నిరసనగా స్థూపం





సెంటర్‌లో టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన దీక్షా శిబిరంలో నూజెండ్ల మండలానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీ.వి దీక్షల్లో కూర్చున్న నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులకు పూలదండలు వేసి సంఘీభావం తెలిపారు. జీ.వి మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సీఎం జగన్‌రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారే కానీ ప్రజలకు మంచి పరిపాలన అందించలేదన్నారు. యూనివర్శిటికి ఎన్టీఆర్ పేరు తొలగించే హక్కు జగన్‌కు లేదన్నారు. ప్రభుత్వ నిర్ణయం మార్చుకొనే వరకు టీడీపీ ప్రజా పోరాటం చేస్తుందని హెచ్చరించారు

# స్వచ్ఛభారత్ స్వచ్ఛ సంకల్ప్‌పై 16 రోజుల ప్రణాళిక ఎక్కడ ?

**పెదకూరపాడు, అక్టోబర్ 4 ప్రభాతవార్త :** గ్రామాల్లో పంచాయితీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, పొదుపు సంఘాలు సమావేశాలు నిర్వహించి సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు గ్రామాల్లో స్వచ్ఛభారత్ స్వచ్ఛ సంకల్పం పై నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమాల షెడ్యూల్ ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని, ఆచరణ 16 రోజులలో ఏ ఒక్క గ్రామంలో కనిపించలేదని పెదకూరపాడు మండల, నియోజకవర్గ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పంచాయితీరాజ్ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిధిలోని గ్రామ పంచాయితీల్లో 16 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టేందుకు వివిధ శాఖలతో, ప్రజా ప్రతినిధులతో కలిసి సమన్వయంతో 16 రోజుల పాటు గ్రామాల్లో అవగాహన పారిశుద్ధ్యం చేపట్టాల్సి ఉండగా ఏ ఒక్క గ్రామంలో పైన తెలిపిన కార్యక్రమాలు షెడ్యూల్ ఎక్కడా కనిపించలేదు. స్వచ్ఛ సంకల్పం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు వ్యక్తిగత ఆరోగ్యం, సామాజిక ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించాల్సి ఉండగా ఏ గ్రామ సర్పంచ్ గాని, కార్యదర్శి గాని, వాలంటీర్ గాని 16 రోజులలో ఏ ఒక్క గ్రామంలో ఎలాంటి అవగాహన కార్యక్రమం చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందని పంచాయితీరాజ్ శాఖ కమిషనర్ కోన శశిధర్ ఇచ్చిన ఉత్తర్వులు పేపర్ ప్రకటనలకే పరిమితమైందని ప్రజలు అంటున్నారు.

**16 రోజుల పాటు జరిగే రోజువారీ కార్యక్రమాలు...**

**సెప్టెంబర్ 15న :** పంచాయితీల వారీగా స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ పెద్దలు, పొదుపు సంఘాల మహిళలు సమావేశమై ఆ గ్రామంలో నిర్వహించే కార్యక్రమాలపై చర్చిస్తారు.

**సెప్టెంబర్ 16న :** స్థానికులతో కలిసి పారిశుద్ధ్యంపై ర్యాలీలు.

**సెప్టెంబర్ 17న :** గ్రామ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు కలిసి గ్రామంలో పరిశుభ్ర ప్రాంతాల సందర్శన, వాటి శుభ్రతకు చర్యలు.

**సెప్టెంబర్ 19న :** ప్రత్యేకంగా రోడ్డు శుభ్రం చేసే కార్యక్రమాలు.

**సెప్టెంబర్ 20న :** గ్రామంలో ఎక్కువ చెత్త వేసే అవకాశం ఉన్న వ్యక్తుల నుంచి గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు సహకరిస్తామని



గ్రామాలలో అధ్వాన్నంగా ఉన్న పారిశుద్ధ్యం (ఫైల్ ఫోటోలు)

హామీ తీసుకునే కార్యక్రమాలు.

**సెప్టెంబర్ 21న :** గ్రామంలోని పారిశుద్ధ్య యంత్రాల పనితీరు పరిశీలన.

**సెప్టెంబర్ 22న :** స్థానిక ప్రజా ప్రతినిధులు చెత్త శుద్ధి కేంద్రాల సందర్శన.

**సెప్టెంబర్ 23న :** ఇంటింటి నుంచి చెత్తను సేకరించే క్లాప్ మిత్రలకు మరో విడత అవగాహన కార్యక్రమాలు.

**సెప్టెంబర్ 24న :** గ్రామంలో రోడ్లపై నీటి నిల్వకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో శుభ్రం చేసే కార్యక్రమాలు.

**సెప్టెంబర్ 26న :** మంచి నీటి చెరువులు, బోర్లు, బావుల పరిసర ప్రాంతాలను శుభ్రం చేసే కార్యక్రమాలు.

**సెప్టెంబర్ 27న :** ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై అవగాహన



కార్యక్రమాలు.

**సెప్టెంబర్ 28న :** గ్రామంలో జరిగే పారిశుద్ధ్య కార్మిక్రమాల్లో విద్యార్థులను, ఎన్జీవోలను భాగస్వామ్యం చేయడం.

**సెప్టెంబర్ 29న :** గ్రామంలోని పాఠశాలలో పారిశుద్ధ్యంపై క్విజ్, డిబేట్ తదితర పోటీలు.

**సెప్టెంబర్ 30న :** గ్రామంలోని ప్రముఖుల భాగస్వామ్యంతో గ్రామ పరిశుభ్రత ప్రణాళికపై చర్చ.

**అక్టోబర్ 1న :** గ్రామంలోని అందరి భాగస్వామ్యంతో గ్రామ పరిశుభ్రత ప్రణాళికకు తుది రూపు.

**అక్టోబర్ 2న :** ప్రత్యేక గ్రామ సభలో గ్రామ పరిశుభ్రత ప్రణాళికకు ఆమోదం.

# స్త్రీలలో నీటిబుడల సమస్యను అధిగమించవచ్చు

**గుంటూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** సంతానలేమికి ప్రధాన కారణమైన గర్భాశయంలో ఏర్పడే నీటిబుడగల సమస్యను అధిగమించవచ్చని సీనియర్ గైనకాలజిస్టు డాక్టర్ షమా సుల్తానా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఓల్డ్‌క్లబ్ రోడ్డులోని హోప్ విన్ హాస్పటల్లో నీటి బుడగల సమస్య పై అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుల్తానా మాట్లాడుతూ మారిన ఆహారపు అలవాట్లు, ఊబకాయం, హార్మోన్ల అసమానతల కారణంగా నీటి బుడగల సమస్య ఏర్పడుతుందన్నారు. ఈ సమస్య ప్రస్తుత సమాజంలో సర్వసాధారణంగా మారిందన్నారు. దీనితో సంతానలేమి బాధితుల సంఖ్య నానాటికి పెరిగిపోతోందన్నారు. అత్యాధునిక సాంకేతికతో డాక్టర్ షమాస్ పిసిఓఎస్ క్లినిక్‌ను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీనిద్వారా సంతానలేమి బాధితులకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కన్సల్టేషన్ సేవలు అందుబాటులోనికి వస్తాయని ఆమె వెల్లడించారు.



